చిన్నకథ

'సౌందర్యమహల్'

అరి జరుగురు పనిమీద బాంద్రా వెళ్ళి సాయంత్రం నాలుగుగంటలకు తిరిగివచ్చే సరికి తలప్రాణంతోకకు వచ్చినంత పనయింది. చిరాకు భరించలేక్క. ఏరాకు చిక్కగిందదానికి పీలులేకుండా ఒక "సిజర్ సిగరెట్" ముట్టించి కారులో ఆహాయిగా బయలుదేరాను.

కారు ఆపి, దానిలోనే కూర్చున్నాను సముద్రంనుండి చలనిగాలి వస్తోంది. శ్రమ బాలా తీరిపోయింది. ప్రాణం కుదుటపడ్డది.

దూరాన రకాలుగా దరించిన ఆకాశాన్ని గంభీరంగా ఘోషపెడుతున్న సముద్రాన్ని చూస్తూ అలాగాయున్నసమయంలో నేడు వ్యక్తి వినవిసే నడిచిపోతూ కారుకు దగ్గరగావచ్చి, నన్నుచూసి, ఏదో గొణుక్కుంటూ ఎక్కా పోయినట్టు.

అతని దుస్తులు మాసిపోయివున్నాయి. గడ్డంకూడా మాసింది జుట్టు చిందరవందరగా వుంది. కళ్ళు లోతుకుపోయి, ముఖం వాలిపోయి వుంది.

కాని వెంటనే గుర్తించాను.

"మాయ్యూస్" అని పిలిచాను.

అంతు వెనుతిరిగిచూశాడు

"ఏన్నే మాట" అని చేత్తో సౌజ్ఞచేస్తూ రమ్మని పిలిచాను.

దగ్గరకి వచ్చాడు.

సుమారు ఏడు సంవత్సరాలనాటి సంగతి వెంటనే కళ్ళకు కట్టినటయింది మాయ్యూస్‌కు బొంబాయిలో పెద్ద బట్టలషాపు, స్టోర్స్ వుంది. అతని దేశంప్రాన్సు. ఆయితేనేమి. బొంబాయి లోనే స్థిరపడిపోయాడు. అతని పారిస్ షాపు అంటే ఎంతోప్రసిద్ధి. అతడు జాతిచే యూదీయుడు. యూదీయుడు అనేమందిలాగే కష్ట పడి వ్యాపారాన్ని వృద్ధిచేసుకొన్నాడు. ఏడాది కోపారి యూరప్ వెళ్ళి స్టోర్సుకు కావలసిన వస్తువులు తీసుకు వచ్చేవాడు.

అతనితో కొలిచరచయం నాకు బొంబాయిలోనే కాదు, ఓడమీద, ఇద్దరం ఒక్క ఓడలోనే ప్రయాణంచేశాం. ఒక్క గదిలోనే వున్నాం.

అతని సంభాషణలో చమత్కారమే కాదు, సంస్కారం స్ఫురించింది. అతని మాటలో ఆడంబరమేమీ కాదు. అనంతమైన ఆర్ద్రత్వం వుంది.

ఆ సంస్కృతి, ఆ విజ్ఞానం, ఆ వ్యాపార కుశలత్వం, అప్పటికి మించిన మర్యాద నన్ను పిమిషంలో ఆకర్షించాయి.

ఉభయులమధ్య చనువు ప్రబలింది; స్నేహం గాఢమయింది.

"ఈ వ్యాపారం ఈ విధంగా వృద్ధిపొందుతుందనుకోలేదు. జీవితం ఒక యినుప తిన్నె వంటిది. అందులోని కొన్ని రేణువులు పైకి మిగురుతాయి. కొన్ని అణిగిపోతాయి" అనేవాడు.

ఇద్దరం మార్సెయిల్స్‌లోనే ఓడ నుంచి దిగాము. నేను దక్షిణ ఫ్రాన్సుకువెళ్లి కొంత కాలం గడుపుదామని, ఆరోగ్యంకోసమే యూరప్‌కు వచ్చానని చెప్పాను.

తాను ఏదో జరుగుదునమీద బెర్లిన్ వెళ్లాలని మాయ్యూస్ అన్నాడు.

ఏం పని అని నే నడగకుండానే, తాను అక్కడకు వెళ్లడం ప్రమాదకరమే అయినప్పటికీ వెళ్లక తీరదన్నాడు.

"తీయనా వారేం భయం. నేను ప్రెంచివాణ్ణి బోష్టేదా" అన్నాడు. ఉత్తరాలు వస్తాయన్నాడు.

ఇద్దరం విడిపోయాము. రోజులు, వారాలు, నెలలు గడచిపోయినై. మాయ్యూస్ దగ్గరినుంచి ఉత్తరాలేవీ రాలేదు.

1939-ఆగస్టులో కాబోలు, జర్మనీ యుద్ధభేరి మ్రోయించింది. నాజీ సైన్యాలు ఒక్కొక్కదేశంపైన ముద్దరుపలను వ్రాలంబించాయి.

బెర్లిన్ వెళ్ళడం ప్రమాదకరమని అన్నాడు. ఏమైనాడో మాయ్యూస్ అని నేను ఎన్నోసార్లు అనుకున్నాను.

తిరిగి ఈనాటికి కనిపించాడు. అతని ముఖమే మారిపోయింది. ముక్కు తప్పి దియింది. ఆ చూపుల్లో ఏదో భయం, ఆవేదన కనిపించింది, ఆ వ్యాపారం ఏమైంది, ఆ భాగ్యం ఏమైంది? ఏమిటి ఈ అవస్థాభేదానికి కారణం అనుకున్నాను.

"ఓహో! మువ్వా!" అన్నాను.

"ఏమిటి సంగతి? ఇలా అయోరైనావేమిటి?" అన్నా.

అతడు జవాబుచెప్పలేదు ఒకనిమిషం ఆగి "మన్వు ఎలా తప్పించుకువచ్చావు?" అన్నాడు.

"ఎక్కడ్నించి?"

"జైల్లోంచి. జర్మన్ జైదీ శిబిరంనుంచి.

"నేనా? నాకారాతి ఎట్టలేదీ."

"మనంయిద్దరం అక్కడుండలేనుకొన్నాంగా" అన్నాడు మిత్రీ.

జర్మన్ కాన్సెంట్రేషన్ క్యాంపులో జీవించే మహాదృశ్యాన్ని భగవంతుడు నాకు కలిగించలేదు మహాప్రభూ' అన్నా.

"ఓహో! పారిపాటేనమోని ఒకభాగ్యతీయుడు. అచ్చంగా ఏలాగే వున్నావు లేకపోతే నువ్వు దివాయిస్తువుండాలి. ఆ భయంతో మరచిపోయి వుండాలి. ఏ ముఖ్యం. ముఖంకూడా వాళ్ళు చితకకొట్టి పిండివేశారు- నాముఖంచూడు, నా బుగ్గమీద వాతచూడు. ఇదీమీ మాసిపోలేదే. ఏ ముఖం మళ్ళా యథాప్రకారం ఎలా తయారైందా అని ఆశ్చర్యంగావుంది" అన్నాడు మాయ్యూస్.

"మనస్సిమితం లేదా?" అని అడిగా.

"అంటే నేను పిచ్చి ఆసుపత్రినుంచిగాని పారిపోయి వచ్చానంటున్నావా? నా మనస్సుకేం జబ్బులేదు."

"లేకపోతే నన్ను బైటలో చూశావంటే ఆర్తమేమిటి?' అన్నా.

"పొరపాటేనేమో క్షమించండి అచ్చంగా మీలాగేవున్న వారెవరయినా నేను అక్కడ కలుసుకొన్నమాట మాత్రం నిజం."

"భారతీయుడికి కాన్సెంట్రేషన్ క్యాంపులో వుండవలసిన కర్మం ఏంకాలిందని?"

"కాలింది. లేకపోతే ఎందుకవుతుంటాను. కాని. ఈదేశంపేరు నిలబెట్టాడు ఎన్నిసార్లు "భగవాన్ దియూరో" అనేవాడు

"తాను ఏమిచేస్తున్నదీ తెలియక ఈ దుర్యోగాలకు ఒడిగట్టిన వీరిని క్షమించు ప్రభూ" అనేవాడు.

"చివరకు అతనేమైనాడు?"

"ఉన్నట్టుండి ఒకనాటిరాత్రి మాయమై నాడు?"

"ఏ మాట?"

"నా మాటేముంది?"

"ఇన్నాళ్లు నువ్వు ఏం చేస్తున్నావూ? నీ వ్యాపారా లేమైనాయి? ఏమిటీ వేషం? ఏమిటీ అవస్థ?"

'అవస్థాభేదం. వ్యాపారాలన్నీ పోయాయి. ఇలానే తిరుగుతున్నాను చూసినూసి చావలేక?'

"అది కాదోయ్. మనం మార్సెయిల్స్‌లో విడిపోయాక నువ్వెక్కడి గిడిపినావని?"

"ఆర్మనీలో—"

"పైదులోనా?"

"పైదులోకాదు. దాన్ని సౌందర్య మహల్ అనారి దానిలో ప్రవేశించే వాళ్ళ శరీరాలేకాదు. ఆత్మలు కూడా విరూపం పొందుతాయి పది రోజులు తిరగకుండానే కరకు కట్టి పోయి కిరాతికత్వం వహిస్తాయి. దయాదాక్షిణ్యాలు నశిస్తాయి. ద్వేషం—మహాభయంకరమైన రూపంలో ప్రేవేశపాయకొంటుంది. నా శరీరం దేన్నైనా సరే నర్వనాశం చెయ్యాలనే సంకల్పం పాతుకుపోతుంది. బాబూ! నువ్వు భారతీయుడువు. గాంధీమహాత్ముని ఉపదేశాలు ఉద్బోధలు సిద్ధాంతాలు నీలో ఏదో ఒక రూపంలో ఒక లక్ష్యాన్ని కలిగించివుంటాయి ఒక చెంపపై దెబ్బకొడితే మరుచెంప యిమ్మనే నీ తత్వం మంచిదే. నేనుకూడా ఆ సిద్ధాంతాన్ని కొన్నాళ్ళనుమ్మాను. కాని ఆతర్వాత ఆ విశ్వాసాన్ని కోల్పోయాను. మా ఊర్వులు చెప్పినదే మంచిదని తోచింది. దెబ్బకు దెబ్బ, కన్నుకి కన్ను, పన్నుకి పన్ను....."

"మంచి వేదాంతమే—"

"ఇది నిజం. వేదాంతం కాదు. వంటి వొప్ప వంటినొప్పే అవుతుంది- తలనొప్పి తలనొప్పే అవుతుంది. కాని వాదోపవాదాలకు అది తూలిపోదు. బాధ. దానిలోనే శాంతి. దానిలోనే సహనం. అదే మిగిలింది."

ఏ గృహచ్ఛిద్రాలవల్లనో లేక వ్యాపారంలో నష్టంవచ్చో, మాయ్యూస్ ఈ విధంగా అశాంతి, ఆందోళనలతో బాధపడుతున్నాడేమో అనుకొని, సంభాషణను మార్చుదామనే అభిప్రాయంతో "మీ ఆవిత, అమ్మాయి కులాసాగా వున్నారా?" అన్నాను.

"అయ్యో!" అని ఒక్క కేక వేశాడు పెనుగాలికి లతలా కదిలిపోయాడు. స్పృహ తప్పి పడిపోతాడేమో అని పట్టుకొని కారులో కూర్చోపెట్టి దగ్గరలోనేవున్న ఒక హోటల్‌కు తీసుకువెళ్లాను.

అక్కడ ఫలహారాలు అరగించాక-జేబులు తడుముకొని "ఒక్క కాసికూడా లేదు" అన్నాడు.

"నేనిస్తానులే. ఏమైందయ్యా ఆ వ్యాపారం ఆ డబ్బును."

"పోయాయి పోవేశే - పోతేపోయాయి. యూదీయులకు సంపద, దారిద్ర్యం తలవని తలంపుగా వేవస్తాయి." బాగా బ్రతుకు— లేదా దరిద్ర్యంతో కుమిలి చావు"—తెహోవా మా నొసట వ్రాసేమాట యిదే మరోమార్గంలేదు. డబ్బుకు విలువ లేదు...."

ఏదేళ్ళనాడు ఓడలో అతడు-"నాజీజ్యానికి-విలాసానికి, వైభవానికి, కళలపోషణకు-సమస్తానికి డబ్బు-మూలధనం అదిలేనిదే ప్రపంచరథం నిడివనే నడవదు" అన్నాడు నాటికీ నేటికీ అతని మాటల్లో ఎంత వ్యత్యాసం?

"నామాట —నాధోరణి నీకు వింతగా కనిపిస్తోందా మిత్రమా!" అన్నాడు మాయ్యూస్ కాస్సేపు ఆగి. అవునన్నా.

మన్నాను. కాని ఆ నవ్వులో జీవంలేదు.

"పోనీ! కొత్త వ్యాపారం ఎదైనా పెట్టుకో కూడదా?" అన్నాను.

"ఎవరికోసం వ్యాపారం చెయ్యడం? నేను నైన్యంలో చేరి, యుద్ధంలోకి వెళతాను" అన్నాడు.

"ఇంగ యుద్ధం ఏముంది?"

సైన్యంలో చేరితే చాలు—"

"మళ్ళీ మరోపరకాన్ని కోరుకొంటావా?"

"ఇక ఒక్కటే నేను కోరుకొనేది. నరకమైనా, స్వర్గమైనా మృత్యువు బాయీ! నాకు డబ్బు పోయిందన్న విచారంలేదు వ్యాపారం పోయి సర్వనాశనమైపోయానన్న బెంగలేదు నా ఆత్మీయులు—నా భార్య-నా పిల్లలు. వాళ్ళ కోసం....."

"ఏం? వాళ్ళకి ఒంట్లో కులాసాగా లేదా?"

"అయ్యో! అసలులేదు. ఓ భగవంతుడా?" అంటూ చిన్న పిల్లవాడిలా వెక్కివెక్కి ఏడ్చాడు. అది హోటల్ అనియైనా సంకోచించలేదు. అతని ఆవేదనచూసి, నాగుండె తరుక్కుపోయింది.

పొంగిపొరలివస్తున్న దుఃఖాన్ని దిగమ్రింగి మాయ్యూస్ ఈవిధంగా అన్నాడు.

"మీకు తెలుసునో లేదో. నాభార్య జర్మన్ 1938 లో తన తలిదండ్రులను చూడ్డానికి జర్మనీకి వెళ్ళింది. నేను యిక్కడ వ్యాపారం తొందరలవల్ల త్వరలో వెళ్ళలేకపోయాను ఆతర్వాత అక్కడ నాజీలు యూదీయులను హింసిస్తున్నారని, నిర్బంధిస్తున్నారని తెలిసింది ఇదివరకూ ఐరులుదీరడానికి వారు అనుమతించలేదట ఇప్పుడుంగా ప్రయత్నిస్తేనేగాని లాభంలేదని గ్రహించే 1939 లో బయలుదేరా. అప్పుడే మనం ఓడలో కలుసుకొన్నది.

"బెర్లిన్‌లోవుంటే ప్రాణానికి ముప్పుతప్పి తోచగా ఆమె పిల్లతో దక్షిణజర్మనీకి వెళ్ళిపోయి. అన్నగారి యిందో వుంది. నేను బెర్లిన్ వెళ్లాను మా అత్తమామలను కలుసుకొన్నాను అత్తమామలు ఎరిసిపడి పివరించారు నాకున్న సర్వస్వం అర్పుపెట్టి అయినా భార్యను పిల్లను, వీళ్లతే అత్తమామలనుకూడా ప్రాణాలు దాటిం చాలని తలపెట్టాను.

ఒక ఉద్యోగిని పట్టుకున్నాను డబ్బు ఆశ పెట్టాను. ప్రయాణానుమతి పత్రాలను సంపాదిస్తానని మాట యిచ్చాడు.

ఈసంగతి చెప్పడంకోసమనే నేను తిన్నగా నా భార్య వున్నచోటుకు వెళ్లాను.

"మా బావమరిది కుర్ద్-అతనికి పెనుక నేను ఎంతో సాయంచేశాను. ఎంతో డబ్బుయిచ్చాను కాని నావంక ఎంతో శుద్ధంగాచూశాడు. ఎలక రిందకనే వెళ్ళిపోయాడు.

"మాతమిద, అమ్మాయి నన్నుచూచి ఎన్నాళ్ళకు కలుసుకొన్నామంటూ ఏడ్చారు. రెండు మూడు రోజుల్లో వెళ్ళిపోదామని చెప్పాను.

మేము పిచ్చాపాటి మాట్లాడుకొంటూ వుండగానే, యింటివెలుపల ఎవరివో మాటలు వినిపించాయి.

మాఅమిత రేచి, కిటికీదగ్గరకు వెళ్ళి చూచి "అమ్మో-గెస్టాపో. మాయ్యూస్. నువ్వువారిపో" దొడ్డిదారిని వెళ్ళిపో" అంది.

"ఎం భయంలేదు. నేను ప్రెంచివాణ్ణి. నన్నేంచేస్తారు?"

"అలా అనకు. ఏమైనా చేస్తారు" అని తొందర పెట్టింది. నేను లేచాను. పోలీసులు—ప్రక్కన మా బావమరిది కనిపించారు.

"ఓరి దుర్మార్గుడా!" అనుకొన్నాను.

"నాయనా! వెళ్ళిపో. బ్రతికుంటే ఎప్పుడైనా కలుసుకోగలం. తాతయ్య పేర జాబు వ్రాస్తాంలే మళ్ళీ" అని మా అమ్మాయి కూడా ప్రతిమాలింది

విధిలేక దొడ్డిదారిని వదుగెత్తాను. స్టేషన్‌కు వెళ్ళాను. తిరిగి బెర్లిన్‌కు ఎక్కి వచ్చాను.

నేను కనిపించకపోవడంతో నా భార్యని, బిడ్డని పోలీసులు ఏమీచెయ్యక వదిలిపెస్తారనే అనుకొన్నాను.

తిరిగి-ప్రయాణానుమతి పత్రాలను సేకరించి పెడుతానన్న నాజీ ఉద్యోగిని కలుసుకున్నాను.

"అయిదులక్షల మార్కులిస్తే—పిల్లని నీతో పంపిస్తాను" అన్నాడు.

"ఎమ్మో అంతమొత్తమేనా?"

"ఆహా! అంతా యివ్వాల్సిందే."

తిరిగి డబ్బు బొంబాయినుంచి అప్పుగా తెప్పించాను.

"ఇంతడబ్బు యిస్తున్నానే మీరు న్యాయంగా వ్యవహరిస్తారన్న నమ్మకం ఏమిటి?" అని అడిగాను.

"నమ్మకంవుంటేనే—లేకపోతే ఏమీలేదు."

"సరే. రేపురండి" అన్నాను.

మరునాడు ఆరుడు మరియిద్దరు ఉద్యోగులతో వచ్చాడు.

కారులో ఎక్కమన్నాడు ఎక్కాను. ఒక మేడదగ్గరకు తీసుకువెళ్ళాడు

"లోపల వున్నారు చూడు మీ వాళ్ళని" అన్నాడు ఒకఉద్యోగి. లోపలికివెళ్లి చూశాను ఒకగదిలో—నా భార్యాబిడ్డల మృతి శేషాలు పడివున్నాయి. అమ్మో అని ఒక్క కేక వేశాను అంతే

ఆతర్వాత స్పృహవచ్చేసరికి జైలులో వున్నానని—తెలుకొన్నాను. టూరోకనరకం—కాన్సెంట్రేషన్ క్యాంపులో వున్నానని తెలిసింది.

"ఇక అక్కడ తిన్న దెబ్బలు—వడ్డయాతన—అనుభవించిన బాధ శరీరాన్ని, మనస్సునుకూడా శిథిలంచేశాయి.

"అక్కడే ఒక భారతీయుణ్ణి చూశాను. ఆహా! ఆ సహనం అనమానం. అతడి ప్రార్థనలు చూసి ముందు చిరాకుపడ్డాను దేవుడువుంటే-ఈ జర్మనులు ఇలా రాక్షస కృత్యాలుచేస్తుంటే చూస్తూ ఊరుకుంటాడా?" అనిఅడిగాను.

"భగవాన్, శాంతి, శాంతి, శాంతి, అదే మనకు శరణ్యం. బాధలో సహనం అలవరచుకో. ఇదంతా మనం చేసుకొన్న పాపఫలితం ఆ ఫలాన్నే ఈవిధంగా అనుభవిస్తున్నాం." అనేవాడు. నాజీల వరాజయంతో నేను తిరిగి ఇండియాకు రాగలిగాను. కాని, ఆతడేమైనాడో తెలియదు. ఆతని పేదాంతంతో నేను ఏకీభవించలేకపోయినా, ఆ క్షమకు, స్థైర్యానికి, ఉదాత్తతకు మాత్రం జోహారు లర్పించక తీరదు ....."

—(డాక్టర్ రాంజీ సాహిజీ కథ ఆధారంగా)

కొత్త ఆంధ్ర శాసనసభ్యులు

శ్రీ బస్వారెడ్డి శంకరయ్య (కమ్యూనిస్టు-కోవూరు)

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా యిరువూరు గ్రామంలో మధ్యతరగతి కుటుంబంలో జనించారు. ద్వితీయ ప్రపంచ సంగ్రామం ప్రారంభం కాకముందు కమ్యూనిస్టుపార్టీలో చేరారు. ప్రస్తుతంజిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కాంగ్రెసు ప్రభుత్వం పీరిని డిటెన్యూ చేసింది రాజమండ్రి సెంట్రల్ జైలులు నుంచి కడలూరుకు తీసుకొనివెళుతుండగా పోలీసుల వారిను చి తప్పించుకున్నారు. కొంత కాలం అజ్ఞాతవాసంలో గడిపారు. గూడూరు తాలూకా కొమరవారిపాలెంలో ఒక దోపిడీ జరిగిన సందర్భంలో బెంగుళూరులో పీరిని నిందితుడే అరెస్టు చేశారు అయితే తదనంతరం విడుదల చేశారు.

శ్రీ గురుమల నాగభూషణం బి. ఏ, బి. ఎల్; (కాంగ్రెసు-రాయదుర్గం)

కన్నడ రైతు కుటుంబంలో జనించారు, మైసూరు, మద్రాసులలో విద్యాభ్యాసం. కాలేజీలో చదువుతుండగానే కాంగ్రెసులో చేరారు. వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్షలు పేరొందిన నందుసేవకులు హరిజనాభ్యుదయానికి విశేషించి కృషి సేశారు. భైరవాసితిప్పు ప్రాజెక్టుకు ఆందోళన చేసినవారిలో ప్రముఖులు. పీరి వయస్సు 50 సంవత్సరాలు.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు బి. ఏ, బి ఎల్. (కాంగ్రెసు-పామర్రు)

కపిశ్వరపురం జమీందారు కుమారులు వయసు 35 సంవత్సరాలు. ఆంధ్ర యూనివర్శిటీ సెనెట్ సభ్యులు.

శ్రీ గుజ్జల యలమందారెడ్డి (కమ్యూనిస్టు-కనిగిరి)

నెల్లూరుజిల్లా గ్రామస్థులు, ఇంటర్మీడియెట్ వరకు చదువుకొన్నారు. జిల్లా కమ్యూనిస్టు పార్టీ ప్రముఖులలో ఒకరు. పొట్టి రైతుకూలీ ఉద్యమాలను నడిపారు నామినేషన్ దాఖలు చేయడంకోసమే అజ్ఞాతవాసంనుంచి రాగా పోలీసులు అరెస్టుచేసి జామీనుమీద విడుదల చేశారు

శ్రీ పెద్దేటి గోపాలకృష్ణారెడ్డి (కాంగ్రెసు-గూడూరు)

కొటగ్రామంలోని పెద్ద భూస్వాముల కుటుంబానికి చెందినవారు. వయస్సు 34 సంవత్సరాలు ఈమధ్యనే కాంగ్రెసులో చేరారు. ఇంటర్మీడియట్ వరకు చదువుకొన్నారు ఎన్నికలలో పోటీచేయడంకోసం గ్రామ ముసిఫు ఉద్యోగానికి రాజీనామా యిచ్చారు.

డాక్టర్ ఆర్. నాగన్నగౌడ్ (కాంగ్రెసు-హోస్పేట)

జనం 1895 ఇరినాయిస్ (అమెరికా) విశ్వవిద్యాలయంలో బయాలజీ పట్టభద్రులు. ఆ తరువాత ఉన్నతవిద్యాభ్యాసంకొరకు హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చేరి 1921లో ఇండియాకు తిరిగి వచ్చారు. 1927లో మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలుకు నామినేటు చేయబడినారు సైమన్ కమిషన్‌ను ప్రతిఘటించడానికిగాను 1928 లో ప్రతిపక్షంలో చేరారు. రాయలసీమ సహకార సంఘాల విచారణసంఘంలో సభ్యులు ప్రస్తుతం రాష్ట్ర చెరకు ఉత్పత్తిదారుల సంఘం ఉపాధ్యక్షులు చెరకు ఉత్పత్తి కేంద్ర పరిశీలక సంఘం ఉపాధ్యక్షులుకూడా 1941-42 లో కర్ణాటక రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షులు 1942 ఆగస్టులో ఆ పదవికి రాజీనామా యిచ్చారు. 1942 ఉద్యమంలో తటస్థంగా వున్నారు.

శ్రీ బత్తిని రామకృష్ణారెడ్డి (ప్రజాపార్టీ-కావలి)

కోవూరుతాలూకా అలూరు గ్రామవాస్తవ్యులు. మధ్య తరగతి రైతు. యింటరు వరకు చదువుకున్నారు. 1930 లో కాంగ్రెసులో చేరి గోగులపల్లిలో జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని మూడు మాసాలు కారాగారశిక్ష అనుభవించారు. జిల్లాకాంగ్రెసు మెంబరుగాను, కార్యనిర్వాహక సభ్యుడుగాను పనిచేశారు. 1942 లో అల్లూరు పోలీసు స్టేషనుమీద దాడిచేసి దాన్ని తగులబెట్టారు. ఆ సందర్భంలో 1½ సంవత్సరం దెటెన్యూగా రాయవేలూరు, తంజావూరుజైళ్ళలో శిక్ష అనుభవించారు విడుదలయిన తర్వాత ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యనిర్వాహక సభ్యుడుగా ఎన్నుకోబడ్డారు. తర్వాత అల్లూరునుంచి కాంగ్రెసుతరఫున జిల్లాబోర్డు సభ్యుడైనారు. మొన్న ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుని యెన్నిక జరిగిన తర్వాత ప్రజాపార్టీలోచేరారు. ఆయన నెల్లూరుజిల్లా ప్రజాపార్టీ అధ్యక్షులు. జీవనంలో మంచి ఎలుకుబడి కలవారు.

శ్రీ నడింపల్లి రామభద్రరాజు (ప్రజాపార్టీ-అమలాపురం జనరల్ స్థానం)

ప్రసిద్ధ క్షత్రియ కుటుంబానికి చెందినవారు వస్తుతం మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులు. ఇంటర్మీడియెట్ వరకు చదువుకొన్నారు ప్రజాపార్టీ నాయకులలో ప్రముఖులు వయస్సు 32 సంవత్సరాలు. వీరి తండ్రిగారు శ్రీనుబ్బరాజుగారు. చాలాకాలం తూర్పు గోదావరి జిల్లాబోర్డు అధ్యక్షులుగా వున్నారు.

శ్రీ బొజ్జా అప్పలస్వామి (బ్రహ్మజాతి సమాఖ్య అమలాపురం రిజర్వు)

ఒక ఎయిడెడ్ స్కూలుకు టీచర్ మేనేజరుగా వుంటున్నారు. బ్రహ్మజాతి సమాఖ్య అమలాపురం తాలూకా సంఘానికి అధ్యక్షులు.

శ్రీ అడుసుమల్లి వెంకట సుబ్రహ్మణ్యం [కాంగ్రెసు- కైకలూరు]

ప్రస్తుత కృష్ణా జిల్లాబోర్డు సభ్యులు. నాలుగు సంవత్సరాలు గుడివాడ మునిసిపల్ చైర్మన్. విదేశాలలో వర్యటించారు వయస్సు 42 సంవత్సరాలు.

శ్రీ తరిమల నాగిరెడ్డి (కమ్యూనిస్టు - అనంతపురం)

జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి ఒక సభ్యుడుగా రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ సభ్యులు అనంతపురం తాలూకా తరిమలగ్రామంలో ఒక

శ్రీమతి తమ్మా కోటమ్మరెడ్డి గుంటూరుజిల్లా ప్రత్తిపాడునుంచి కాంగ్రెసు టికెట్టుపై మద్రాసు అసెంబ్లీకి ఎన్నుకొనబడినారు.

పెద్ద భూస్వామి కుటుంబానికి చెందినవారు. శ్రీ పీలం సంజీవరెడ్డిగారి చెల్లెలను వివాహం చేసుకొన్నారు కాశీ హిందూ విశ్వవిద్యాలయం ఎడ్యార్థి పార్లమెంటుకు అధ్యక్షులుగా ఎన్నుకోబడిన తొలి దాక్షిణాత్యుడు. అక్కడ ఎమ్ ఏ ఎల్. ఎల్. బి చదువుతూ యుద్ధంరాగా పరీక్షలకు హాజరు కాక రాజకీయాలలో ప్రవేశించారు. 1940 లో యుద్ధ వ్యతిరేక కర ప్రచారంచేసినందుకు ఏడాది శిక్ష అనుభవించారు శిక్షానంతరం డిటెయిన్ చేయబడినారు. 1942 లో కమ్యూనిస్టుపార్టీపై నిషేధం తొలగించబడినప్పుడు విడుదల చేయబడినారు. అప్పటినుంచి అనంతపురం జిల్లాలోనే జిల్లా రైతు సంఘం అధ్యక్షుడుగా, రాష్ట్ర రైతుసంఘం ఉపాధ్యక్షుడుగా పనిచేస్తూ వచ్చారు అనంతపురం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీని స్థాపించింది వీరే. పెక్కు రాజకీయ గ్రంథాలు రచించారు. గొప్ప వక్తగా పేరుపొందారు. 1946 లో కమ్యూనిస్టుపార్టీ నిషేధించబడినప్పుడు తిరిగి డిటెయిన్ చేయబడి తర్వాత విడుదల చేయబడినారు 1948 జూన్‌నుంచి అజ్ఞాతవాసం గడిపారు. గత అక్టోబర్‌లో కమ్యూనిస్టుపార్టీ అనంతపురంలో జరిపిన ఒకజనహిరంగసభలో ఉపన్యసించి అరెస్టు అయినారు. అకస్మాత్తుగా వారక్కడకు రావడం పేలాది సభికులకు ఆశ్చర్యం కలిగించింది. శ్రీ రెడ్డిగారు ప్రజాసంగా యువజన నాయకులు. రైతులకు, కూలీలకు వీరంటే అమితాభిమానం.

శ్రీ దండమూడి దశరథరామయ్య (కాంగ్రెసు - రాపూరు)

గూడూరులోని ఒక మైకాగని మేనేజర్. తదుపరి కాంగ్రెసులో చేరారు. స్వగ్రామం కృష్ణాజిల్లా తెన్నేరు. మెట్రిక్యులేషన్ వరకు చదువుకున్నారు. వయస్సు 37 సంవత్సరాలు.

శ్రీ నడింపల్లి వెంకటలక్ష్మీ నరసింహారావు - బార్ ఎట్ లా; (ప్రజాపార్టీ, గుంటూరు టౌన్)

1920 నుంచి కాంగ్రెసు ఉద్యమాలలో ప్రముఖపాత్ర వహించారు. ఆంధ్రకాంగ్రెస్ నాయకులలో ప్రముఖులు. నిరుడే శ్రీ ప్రకాశంగారితోపాటు కాంగ్రెసునుంచి వైదొలగారు. ఒక దశాబ్దానికిపైగా గుంటూరు మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్‌గా వున్నారు. చాలాకాలం గుంటూరుజిల్లాబోర్డు సభ్యులు. ఆంధ్ర యూనివర్శిటీ సెనేట్ సభ్యులు కూడా.

శ్రీ కందర్ప రామేశం (కృషికర్లోక్-చోడవరం)

20 వ ఏటలో న్యాయవాదవృత్తి స్వీకరించారు. కో-ఆపరేటివ్ నిర్మింగ్ సొసైటీ, కో-ఆపరేటివ్ పీపర్స్‌సంఘం అధ్యక్షులు. ల్యాండ్ మార్ట్‌గేజ్ బ్యాంకు, కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు డైరెక్టరు. వయసు 55 సంవత్సరాలు.

శ్రీమతి కోటమ్మరెడ్డి (కాంగ్రెసు - ప్రత్తిపాడు)

గుంటూరులో న్యాయవాదిని. వయస్సు 25 సంవత్సరాలు దేశం మొత్తంపై ఇంతవరకు ఎన్నికైనవారిలో చిన్నవారు.

శ్రీ వై. వెంకటకృష్ణారావు, ఎమ్. ఏ. ఆనర్సు (ప్రజాపార్టీ-భద్రాచలం జనరల్)

మంచి ఎలుకుబడిపున్న భూస్వామి. గుంటూరావారిపాలెం నివాసి. వయస్సు 45 సంవత్సరాలు. 18 సంవత్సరాలపాటు ఏజన్సీ జిల్లాబోర్డు సభ్యులుగా వున్నారు.

శ్రీ కరం బాపన్నదొర (ప్రజాపార్టీ, భద్రాచలంఏజన్సీ)

కొండజాతివారు. ప్రభుత్వం నిర్వహించిన పంటలపోటీలలో ప్రథమ బహుమతి పొందినవారు. ఎన్నికలలో పోటీచేయడంకోసం గ్రామ ముసిఫు ఉద్యోగానికి రాజీనామా యిచ్చారు.

శ్రీ పి. వెంకటస్వామిరెడ్డి (కాంగ్రెసు - వెంకటగిరి)

భూస్వామి. 28 ఏండ్ల యువకులు. ఇంటర్మీడియెట్ వరకు చదువుకొన్నారు. 1945 నుంచి తాలూకా కాంగ్రెసు సంఘాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుసభ్యులు జమీందారు రైతు యాయులు

శ్రీ ప్రగడకోటయ్య (ప్రజాపార్టీ-చీరాల)

నిరుద్రోలులో పేద చేనేత కుటుంబానికి చెందినవారు. స్కూలు ఫైనల్ వరకు చదువుకున్నారు. అయినప్పటికీ పేరుపొందిన వస్త్ర, కొన్నాళ్లు చెన్నపురిలో వీవింగ్ సూపర్వైయిజర్‌గా, చేనేత సహకారసంఘాల సూపర్వైయిజర్‌గా పనిచేశారు. చేనేతదారి గుర్తింపుస్థితిలో ఉద్యోగానికి రాజీనామా యిచ్చి ప్రజాసేవకు పూనుకొన్నారు. 1938లో చేనేతసంఘం స్థాపించారు. అది క్రమేపీ ఎన్నో రాష్ట్ర చేనేత

(మిగతా 7 వ పేజీలో)



సింగరు మిషను ఏవిధ మైన మరామత్తులు అవసరము లేకుండా చాలా కాలమువుపయోగించుటయేగాక, ఏవిధమైన చిక్కులు కలుగ జేయకుండా తక్కువ కాలములో ఎక్కువ అనుకూలమైన పని ఇచ్చును. ఇటువంటి మంచి పనివాటినమము చూసి, తయారుచేయబడే ఇది 100 సంవత్సరముల నుంచి మంచిపేరునంపాదించుచున్నది మీరు సింగరు మిషను కొన్నప్పుడే అన్ని అనుకూలంగా యుండును.

సింగర్*

* సింగరు మేన్యుఫేక్చరింగ్ కంపెనీ యొక్క ట్రేడ్ మార్కు.

R.A.S (B)

మూలశంక బాధను నివారించుకొనుడు

హడెన్‌సా సుపయోగించుడు

(జర్మనీనుండి క్రొత్త స్టాకు వచ్చినది)

★ విడువకుండా నెత్తురుకారుటను నిలువుచేయును.
★ మొదటి పూతనే బాధనుండి విముక్తి.
★ ఆపరేషన్ అవుసరము లేదు.

ప్రసిద్ధిచెందిన వైద్యులచే సిఫార్సు చేయబడినది.
ఏ కెమిస్టు స్టోర్సులోనైనను లభించును.
స్టాకిస్టులు:

దాదా & కో., నైనప్పనాయక్ వీధి, జి. టి. మద్రాసు.

బ్లడ్‌టోన్

రక్తమును శ